
TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 201 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ ఆదివారం.15.02.2026 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD




# జెడ్పీటీసీ, ఎంపీటీసీకి సై

## సీఎంతో భేటీలో మంత్రులు, పార్టీనేతల అంగీకారం
## బడ్జెట్ సమావేశాల తర్వాత ఎన్నికలు
## మార్చి నెలాఖరు నాటికి ఎన్నికల ప్రక్రియ పూర్తి
## 'హంగ్' మున్సిపాల్టీలపై సుదీర్ఘ చర్చ
## బీఆర్ఎస్, బీజేపీని నిలువరించేలా వ్యూహాలు
## సీఎంని కలిసిన వడ్డేపల్లి మున్సిపల్ ఫార్వర్డ్‌బ్లాక్ విజేతలు



హైదరాబాద్ : అమృత్ తెలంగాణ:రాష్ట్రంలో మరో ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం సిద్ధమవుతుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోపే జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ప్రక్రియను పూర్తిచేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో మంత్రులు, పీసీసీ అధ్యక్షుడు, ఇతర ముఖ్య నాయకులు ఆమోదం తెలిపారు. అయితే దీనిపై అధికారికంగా మరోసారి మంత్రివర్గం భేటీ అయ్యి చర్చించి, నిర్ణయం తీసుకోవాలని నిర్ణయించారు. శనివారం సీఎం ఏ రేవంత్ రెడ్డి అందుబాటులో ఉన్న మంత్రులు, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ ఇతర పార్టీ నేతలతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. మున్సి పల్ ఎన్నికల్లో అందరూ కష్టపడి పనిచేశారంటూ మంత్రులు, స్థానిక ఎమ్మెల్యేలను సీఎం అభినందించారు. హంగ్ మున్సిపాల్టీల్లో అనుసరించాల్సిన రాజకీయ వ్యూహంపై సుదీర్ఘంగా చర్చించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ హంగ్ మున్సిపాల్టీలు బీజేపీ, బీఆర్ఎస్‌కు దక్కకుండా చూడాలని ఆదేశించారు. కాంగ్రెస్ ఎడ్జ్‌లో ఉన్న మున్సిపాల్టీల్లో అవసరమైతే ఓ అడుగు వెనక్కి తగ్గి, మిత్రపక్షం అభ్యర్థులకు చైర్మెన్లుగా అవకాశం ఇవ్వాలని సూచించినట్టు తెలిసింది. కలిసొచ్చే ఇండిపెండెంట్ అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వాలనీ, ఎట్టి పరిస్థితుల్లోనూ మున్సిపాల్టీలను చేజార్చుకోవద్దని సీఎం స్పష్టంగా మంత్రులు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగానే జెడ్పీటీసీ, ఎమ్‌పీటీసీ ఎన్నికల ప్రస్తావన కూడా వారి మధ్య జరిగినట్టు తెలిసింది. ఈ ఎన్నికలను కూడా సాధ్యమై నంత త్వరగా పూర్తిచేస్తే, ఇకపై పూర్తిగా పాలనపై దృష్టి పెట్టొచ్చని పలువురు మంత్రులు అభిప్రాయాలు వ్యక్తంచేసినట్టు సమాచారం. దీనికి సీఎం కూడా అంగీకరిం చినట్టు తెలిసింది. అయితే 2026-27 ఆర్థిక సంవత్సర బడ్జెట్ రూపకల్పన, శాసనసభ సమావేశాలు ఉన్నందున ఆ ప్రక్రియ పూర్తి అయ్యాక జెడ్పీటీసీ, ఎమ్‌పీటీసీ ఎన్నికలకు వెళ్దామని చెప్పారు. అయితే బడ్జెట్ సమావేశాలపై కూడా సీఎం మంత్రులతో చర్చించారు. శాసనసభ బడ్జెట్ సమావేశాలను 10 నుంచి 12 రోజులు నిర్వహించి, ఆ వెంటనే జెడ్పీటీసీ, ఎమ్‌పీటీసీ ఎన్నికలకు వెళ్దామని చెప్పినట్టు తెలిసింది. అయితే ఈ ప్రక్రియ అంతా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోపే పూర్తిచేసుకుంటే బాగుంటుందని పలువురు మంత్రులు సూచించారు. దీనికి సీఎం కూడా సానుకూలంగా స్పందించారు. మార్చి నెలాఖరు లోపు ఎన్నికల పూర్తయ్యేలా అసెంబ్లీ సమావేశాల తేదీలను ఖరారు చేసుకోవాలని శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు చెప్పినట్టు తెలిసింది. ఈ సందర్భంగా మున్సిపల్ ఎన్నికల్లో కష్టపడి పనిచేసి, మంచి ఫలితాలు సాధించినందుకు కాంగ్రెస్ కార్యకర్తలు, ఓటర్లకు సీఎం, మంత్రులు కృతజ్ఞతలు తెలిపారు.గత ప్రభుత్వం పదేండ్లలో చేయలేని పనులను ప్రజాప్రభుత్వం రెండేండ్లలో చేసి చూపించిందని ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఇవి ప్రజాపాలనపై ప్రజల్లో నమ్మకాన్ని కలిగించాయని విశ్లేషించారు. వచ్చే జెడ్పీటీసీ, ఎమ్‌పీటీసీ ఎన్నికల్లోనూ ఇదే స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని మంత్రులకు సూచించారు. రాష్ట్రంలో 566 జెడ్పీటీసీ, 5,773 ఎమ్‌పీటీసీ స్థానాలకు ఎన్నికలు జరుగుతాయి.

సీఎంను కలిసిన వడ్డేపల్లి ఫార్వర్డ్‌బ్లాక్ కౌన్సిలర్లు

జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మున్సిపాలిటీకి చెందిన 8 మంది ఆలిండియా ఫార్వార్డ్ బ్లాక్ కౌన్సిలర్‌లు శనివారం సీఎం ఏ రేవంత్‌రెడ్డిని కలిశారు. ఈ మున్సిపాల్టీలో అనూహ్యంగా ఫార్వార్డ్‌బ్లాక్ అభ్యర్థులు మెజారిటీ స్థానాలు సాధించిన విషయం తెలిసిందే. వడ్డేపలి శ్రీనివాస్ నేతృత్వంలో సీఎంను కలిసిన కౌన్సిలర్లలో కుర్వ పావని (1వ వార్డు), శారద (2వ వార్డు), మంజుల (4వ వార్డు), యుగేంధర్‌రెడ్డి (5వ వార్డు), దేవమ్మ (6వ వార్డు), విజరుభాస్కర్ (7వ వార్డు), జయశ్రీ (8వ వార్డు), ఎరుకల తిమ్మప్ప (10వ వార్డు) ఉన్నారు. అయితే తాము మున్సిపాల్టీ అభివృద్ధికోసం సహకారాన్ని కోరేందుకే సీఎంను కలిశామని కౌన్సిలర్లు చెప్పారు. అంతకుముందు శనివారం ఉదయం మాజీ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, ఫార్వర్డ్‌బ్లాక్ కన్వీనర్ జాజిరెడ్డితో కలిసి సంయుక్తంగా మీడియా సమావేశం నిర్వహించారు. దానిలో తమ పార్టీ నుంచి సింహం గుర్తుపై పోటీచేసి విజయం సాధించిన వార్డు సభ్యుల్ని కాంగ్రెస్‌పార్టీ ప్రలోభపెడుతున్నదని ఆరోపించారు. అయితే ఎన్నికల్లో గెలిచిన ఫార్వర్డ్‌బ్లాక్ అభ్యర్థులు ఫలితాలు వెలువడిన రోజే కల్వకుంట్ల కవితతో తమకు ఎలాంటి సంబంధం లేదని ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో వారు సీఎంను కలవడం రాజకీయంగా చర్చనీయాంశమైంది.

సీఎంకు ప్రశంసల వెల్లువ

మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడంపై ఆపార్టీ జాతీయ నాయకత్వం ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డిని అభినందించింది. కొందరు నేతలు ఫోన్‌లో అభినందనలు తెలుపగా, మరికొందరు 'ఎక్స్' వేదికగా స్పందించారు. సంక్షేమం, అభివృద్ధి, సుస్థిర పరిపాలన, సామాజిక సాధికారత కోసం స్పష్టమైన లక్ష్యాలతో ముందుకు సాగుతున్న తెలంగాణ ప్రభుత్వానికి ప్రజల నుంచి సంపూర్ణ మద్దతుకు ఈ ఫలితాలు నిదర్శనంగా నిలుస్తాయని కాంగ్రెస్ జాతీయ నేతలు అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ, లోక్‌సభ సభ్యురాలు, ఏఐసీసీ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంకగాంధీ, కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ (ఆర్గనైజేషన్స్) కేసీ వేణుగోపాల్, లోక్‌సభలో కాంగ్రెస్ విప్, ఎంపీ మాణిక్కం టాగూర్, కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కోశాధికారి విజరువసంత్, జాతీయ కార్యదర్శి సచిన్ సావంత్ తదితరులు సీఎంను అభినందించారు.

# కాంగ్రెస్ గెలుపు గుడ్డిలో మెల్ల

సిద్ధిపేట :అమృత్ తెలంగాణ: మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గుడ్డిలో మెల్లగా గెలిచిందని, పోలీసులను అడ్డుపెట్టుకొని పాలన చేస్తున్నదని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఎద్దేవా చేశారు. సిద్దిపేటలో ఎమ్మెల్యే హరీశ్‌రావు క్యాంపు కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సాధించుకున్న తెలంగాణను అభివృద్ధి పథంలోకి కేసీఆర్ తీసుకువస్తే, నేటి సీఎం రేవంత్ రెడ్డి అథోగతి పాలు చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ దొంగ మాటలు, అబద్ధాల పునాదులపై అధికారంలోకి వచ్చి ప్రజలను పట్టించుకోవడం లేదన్నారు. తాను టీడీపీలో ఉన్న సమయంలో నాలుగైదు గంటలు కరెంటు వచ్చేదని, నీటి సమస్య ఉండేదన్నారు. కానీ కేసీఆర్ 24 గంటల కరెంటు ఇచ్చి, తాగు, సాగు నీరుకు ఇబ్బందులేకుండా ప్రాజెక్టులు నిర్మించారని అన్నారు. సిద్దిపేటను హరీశ్‌రావు బాగా అభివద్ధి చేశారనీ, రాష్ట్రంలో ఏ పథకం వచ్చినా సిద్దిపేటకు తీసుకువచ్చే వారన్నారు. కేసీఆర్ హయాంలో భూముల ధరలు ఆకాశాన్ని అంటితే.. కాంగ్రెస్ హయాంలో భూముల ధరలు పడిపోయాయన్నారు.

# 40 సీట్లు గెలిచాం..వడ్డేపల్లి మున్సిపాల్టీ మాదే

హైదరాబాద్ : అమృత్ తెలంగాణ:ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్‌తో కలిసి మున్సిపాల్టీలు, కార్పొరేషన్ల ఎన్నికల్లో 40 సీట్లు గెలుచుకున్నట్టు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తెలిపారు. శనివారం హైదరాబాద్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయం లో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర కన్వీనర్ అంబటి జోజిరెడ్డి, హెచ్‌ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్‌తో కలిసి ఆమె మీడియా సమావేశంలో పాల్గొన్నారు. కవిత మాట్లాడుతూ బిఫామ్ ఇచ్చిన 33 మంది అభ్యర్థులతో పాటు మరో ఏడుగురు స్వతంత్రంగా పోటీ చేసి గెలిచారని వివరించారు. ఇది ట్రైలర్ మాత్రమేననీ, సినిమా ముందుందని కవిత వ్యాఖ్యానించారు. ప్రజల కోసం కాంగ్రెస్ చేసిందేమీ లేదనీ, ఆ వైఫల్యాలను ఎండగట్టడంలో ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ వైఫల్యాలతోనే కాంగ్రెస్ మెజారిటీ స్థానాలు గెలిచిందని విమర్శించారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాలు తమకు ఆశాజనకంగా ఉన్నాయనీ, ప్రజలు ప్రత్యామ్నాయం కోసం చూస్తున్నారని సంకేతం ఇచ్చారని తెలిపారు. మున్సిపల్ ఎన్నికలను తమ పొత్తుకు బీఆర్ఎస్, బీజేపీలు తొలిమెట్టు గా వాడుకున్నాయని కవిత విశ్లేషించారు. ప్రజల ప్రేమను ఎందుకు కోల్పోయారో బీఆర్ఎస్ ఆలోచిం చుకోవాలని ఆమె సూచించారు. కాళేశ్వరం విషయంలో కేసీఆర్‌పై సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఆ పార్టీ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు విమర్శించారనీ, ఆ పార్టీ కాంగ్రెస్‌తో మిలాఖత్ అయిందని గుర్తుచేశారు. సింగరేణి లో కార్మికుల హక్కులు పొగేట్టే విధంగా వ్యవహరించిన వారికి బీఆర్ఎస్ మద్దతు ఇస్తోందని ఆమె విమర్శించారు. అలాంటి పార్టీకి అడగకుండానే బీఆర్ఎస్ మద్దతు ప్రకటించిందనీ, బీఆర్ఎస్ విధానమేంటని కవిత ప్రశ్నించారు. గతంలో తోక పార్టీ అని విమర్శించిన పార్టీకి బీఆర్ఎస్ తోక పార్టీగా మారిందా? అని ఎద్దేవా చేశారు. వడ్డేపల్లి మున్సిపాల్టీలో తమకు స్పష్టమైన మెజారిటీతో తీర్పునిచ్చారనీ, కాంగ్రెస్ నాయకులు గెలిచిన వారిని ప్రలోభాలకు గురి చేస్తున్నారని ఆమె విమర్శించారు. నారాయణపేటలో తమకు వైస్ చైర్మెన్ పదవిని ఆఫర్ చేశారనీ, దీనిపై స్థానిక నాయకత్వమే నిర్ణయం తీసుకోవాలని సూచించినట్టు ఆమె తెలిపారు.




సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ ఖర్చుతో ఎన్నికల చట్టాలను, పరిమితులను ఉల్లంఘించినా ఈసీ పట్టించుకోలేదనీ, ప్రతిపక్షాలు ప్రశ్నించలేదని కవిత విమర్శించారు. మున్సిపల్ శాఖ మాజీ మంత్రి కేటీఆర్ 17 స్థానాలు గెలవడమే ఎక్కువ అన్నట్టు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. ప్రజలకిచ్చిన హామీల అమలుకు బడ్జెట్ లో నిధులు కేటాయించాలని ఆమె కాంగ్రెస్ ను డిమాండ్ చేశారు. సింగరేణి ఎన్నికల్లోన హెచ్‌ఎంఎస్, జాగృతి కలిసి పని చేస్తుందని కవిత తెలిపారు.

రామగుండం ఎమ్మెల్యే గుండాయిజం : రియాజ్ అహ్మద్

గెలిచిన తమ అభ్యర్థులకు కండువాలు కప్పి బలవంతంగా కాంగ్రెస్ పార్టీలోకి తీసుకెళ్లే ప్రయత్నం చేశారని రియాజ్ అహ్మద్ ఆరోపించారు. అయినా తమ అభ్యర్థులు భయపడలేదని తెలిపారు. భవిష్యత్తులో కోల్ బెల్ట్ ఏరియాలో కార్మికుల కోసం పనిచేసే వారినే ప్రజలు గెలిపిస్తారని చెప్పారు. రానున్న రోజుల్లో హెచ్‌ఎంఎస్, జాగృతి, ఫార్వర్డ్ బ్లాక్ కలిసి కార్మికుల కోసం పనిచేస్తాయని తెలిపారు. ఈ సమావేశంలో ఫార్వర్డ్ బ్లాక్ సెంట్రల్ కమిటీ మెంబర్ ఆర్‌వీఆర్ ప్రసాద్, జాగృతి ప్రధాన కార్యదర్శి ఎల్.రూప్ సింగ్, ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారి తదితరులు పాల్గొన్నారు.

బండి సంజయ్ బెదిరింపులు : అంబటి జోజిరెడ్డి

కేంద్ర మంత్రి బండి సంజయ్ తమ పార్టీ అభ్యర్థులను బెదిరిస్తున్నారని అంబటి జోజిరెడ్డి ఆరోపించారు. కరీంనగర్‌లో మెజారిటీ రాక బీజేపీ నేతలు తమ అభ్యర్థి ఒకరిని బెదిరించి కండువా కప్పారనీ, అయినా వారంతా తమతోనే ఉన్నారని తెలిపారు. తమ పార్టీ అభ్యర్థులను స్వతంత్ర అభ్యర్థులంటూ బండి సంజయ్ తప్పుదోవ పట్టిస్తున్నారని జోజిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రికి పార్టీ అభ్యర్థికీ, స్వతంత్ర అభ్యర్థికి తేడా తెలియదా? అని ప్రశ్నించారు. భవిష్యత్తులోనూ జాగృతితో కలిసి పోటీ చేస్తామని తెలిపారు.

# కివీస్-ఆసీస్ టీ20 మ్యాచ్..6 ఓవర్లకే నాలుగు వికెట్లు

హైదరాబాద్: అమృత్ తెలంగాణ: టీ20 వరల్డ్ కప్ నేపథ్యంలో న్యూజిలాండ్-ఆస్ట్రేలియా మ్యాచ్ లో ఆసీస్ బౌలర్ల హవా నడుస్తోంది. యాన్సెన్ మూడు వికెట్లతో కీవీస్ టాపార్డర్‌ను పెవిలియన్ పంపాడు. మరో బౌలర్ మహారాజ్ ఒక వికెట్ తీశాడు. రబాడ, నింగిడి కట్టుదిట్టమైన బంతులతో బ్యాటర్లను బెంబేలెత్తించారు. దీంతో ఆరు ఓవర్లు ముగిసేరికి కీవీస్ స్కోర్ 64-4. కీవీస్ బ్యాటర్లు సీఫ్రేట్(13), రచిన్ రవీందర్(13), పిలిప్(1) స్వల్ప పరుగులకే ఔట్ కాగా అలెన్(31) రన్స్‌తో రాణించాడు. ప్రస్తుతం 10 ఓవర్లకు కీవీస్ స్కోర్ బోర్డు: 100-4. ప్రస్తుతం క్రీజులో చాప్‌మెన్(26), మిచెల్(15) ఉన్నారు.

# స్థానిక ఫలితాల ప్రభావం అసెంబ్లీ ఎన్నికలపై ఉండదు



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: మున్సిపల్, గ్రామపంచాయతీలాంటి స్థానిక సంస్థల ఫలితాల ప్రభావం అసెంబ్లీ ఎన్నికలపై ఉండబోదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. శనివారం హైదరాబాద్ లోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో లోకల్ అంశాలు, అధికారంలో ఉన్నవారికే అనుకూలంగా ఉంటాయని అభిప్రాయపడ్డారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ విచ్చలవిడిగా డబ్బు ఖర్చు చేసిందని ఆరోపించారు. అదే విధంగా మా పార్టీ కార్యకర్తలు ఈ ఎన్నికల్లో గట్టిగా కొట్లాడారని అన్నారు.

గతంలో పార్లమెంట్ ఎన్నికల తర్వాత అడ్డగోలుగా మాట్లాడిన వారికీ ఈ ఎన్నికలే సమాధానమని గుర్తు చేశారు. ఈ ఫలితాలు తమకు అనుకూలంగా ఉన్నాయని బీజేపీ అనడాన్ని ఆయన ఎద్దేవా చేశారు. ఒక ముఖ్యమంత్రి, జాతీయ అధ్యక్షుడిని తెచ్చి ప్రచారం చేసినా, ఆ పార్టీకి గతంలో కంటే తక్కువ ఓట్లు, వార్డులు వచ్చాయని తెలిపారు. ఎక్స్ అఫీషియో సభ్యులకు సంబంధించిన నిబంధనల విషయంలో ప్రభుత్వానికి కూడా స్పష్టత లేదన్నారు. నిన్నటి దాకా కలెక్టర్లు ఒక మాట, చీఫ్ సెక్రెటరీ ఒక మాట చెప్తున్నారని విమర్శించారు. ప్రస్తుతం ఉన్న నిబంధనలపై ఎవరికీ స్పష్టత లేదని తెలిపారు. "ఫార్ములా అంశాన్ని ప్రభుత్వం మళ్లీ తెరపైకి తీసుకొస్తున్నది. ఇప్పటికే నాలుగు సార్లు విచారణ పేరుతో పిలిచి చేసిందేమీ లేదు. మరోసారి తమాషా కోసమే పిలవబోతున్నారు. ఎన్ని సార్లు విచారణ చేసినా మాకేమీ ఇబ్బంది లేదు" అని కేటీఆర్ అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ నాలుగు స్థానాలు మాత్రమే గెలిచిందని గుర్తు చేశారు.

ఈసీకి బీఆర్ఎస్ ఫిర్యాదు

మున్సిపల్ మేయర్, డిప్యూటీ మేయర్, చైర్మెన్, వైస్ చైర్మెన్ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాల ఎన్నికల సంఘానికి బీఆర్ఎస్ విజ్ఞప్తి చేసింది. శనివారం ఆపార్టీ జనరల్ సెక్రెటరీ రావుల చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలోని లీగల్ సెల్ బందం రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని కలిసి వినతి పత్రం అందించింది. ఎన్నికల్లో నిబంధనలు పాటించేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కోరింది.

# ఎటుచూసినా పచ్చని చెట్లూ వాటికి జతగా

ఆకాశాన్ని తాకుతున్నాయా అనిపించే పర్వత శిఖరాల నడుమ కొలువై ఉందీ పాపహరేశ్వరాలయం . అమ్మ అన్నపూర్ణతో కలిసి ఆ జంగమయ్య భక్తుల పాలిట కొంగుబంగారంగా విరాజిల్లుతున్న క్షేత్రమే నిర్మల్ జిల్లా కదిలి . పరశురాముడు ప్రతిష్టించిన లింగంగా యాగంటి బసవన్నను తలపించే నందిగా ఇలా ఎన్నోవిశేషాలకు నెలవైందీ క్షేత్రం.........
అదేవ దేవుడు కదిలివచ్చిన క్షేత్రం.......





కదిలి పాప హరేశ్వర ఆలయం



మహానంది



ఎటుచూసినా పచ్చని చెట్లూ వాటికి జతగా

ఆకాశాన్ని తాకుతున్నాయా అనిపించే పర్వత శిఖరాల నడుమ కొలువై ఉందీ

పాపహరేశ్వరాలయం . అమ్మ అన్నపూర్ణతో కలిసి ఆ జంగమయ్య భక్తుల పాలిట

కొంగుబంగారంగా విరాజిల్లుతున్న క్షేత్రమే నిర్మల్ జిల్లా కదిలి . పరశురాముడు ప్రతిష్టించిన

లింగంగాలియాగంటి బసవన్నలితలపించే నందిగాలిఇలా ఎన్నోలివిశేషాలకు నెలవైందీ క్షేత్రం.........

అలిదేవ దేవుడు కదిలిలివచ్చినలిక్షేత్రం.......

నిర్మల్ జిల్లా ఫిబ్రవరి14 అమృత్ తెలంగాణ దిలావర్పూర్ మండలంలోని కదిలి భక్తిశ్రద్ధలతో పత్రం "పుష్పం తోయం... ఏది సమర్పించిన మహదానందభరితుడయ్యే 'శివుడు కోరిన వరాలను కాదనకుండా ఇచ్చేస్తాడని ప్రతీతి. అంతటి భక్తసులభుడూ. –బోళా శంకరుడూ అయిన దేవదేవుడు స్వయంగా కదిలి వచ్చిన క్షేత్రం నిర్మల్ జిల్లా కదిలి పాపహరేశ్వరాలయం. పరశురాముడికి మాతృహత్యా దోషాన్ని పరిహరించిన ఈ పాపహరేశ్వరుడు నమ్మి కొలిచినవారి పాపాలనూ తొలగిస్తాడని ప్రతీతి.

స్థలపురాణం

జమదగ్ని మహర్షి అయిదో కుమారుడైన పరశురాముడు తండ్రి ఆజ్ఞ మేరకు కన్నతల్లి రేణుకామాత తలను తెగనరికాడు.. ఆ తర్వాత మాతృహత్యాపాతకానికి, ఒడిగట్టిన "అపరాధం నుంచి విముక్తిని కోరుతూ పరమ్మ శివుడి కోసం ఘోర తపస్సు చేశాడు. ఇందులో 'భాగంగానే దేశంలోని వివిధ ప్రదేశాల్లో 32 శివ లింగాలను ప్రతిష్టించి పూజిస్తాననీ, తనకు పాపవిమోచనం కల్గించాలనీ శివుడిని వేడుకున్నాడు.. అన్నమాట ప్రకారం భరత ఖండమంతా పర్యటించి వివిధ ప్రదేశాల్లో 91 శివాలయాలను నిర్మించాడు. చివరిగా లావర్పూర్లోని ఎల్లమ్మను దర్శించుకుని, అమ్మవారి గుడికి ఉత్తరదిశలో ఉన్న లోయల్లో 32వ శివలింగాన్ని ఏర్పాటు చేశాడు. పరశురాముడి భక్తికి మెచ్చిన పరమేశ్వరుడు ప్రత్యక్షమై మాతృహత్యాపాతకం నుంచి విముక్తి ప్రసాదించాడు. పరశురాముడు పాపం పోయినందుకు సంతోషంతో 'శివుడు కదిలే' అంటూ శివతాండవం చేశాడని స్థలపురాణం చెబుతోంది. అప్పటి నుంచీ ఈ ఆలయాన్ని కదిలే పాపన్న ఆలయంగా పిలిచేవారు

# రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభంజనం

## సీఎం రేవంత్ రెడ్డి పటిష్ట వ్యూహం, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో భారీ విజయం ప్రజల దీవెనలు మరువలేనివి

నిర్మల్ జిల్లా సారంగాపూర్ ఫిబ్రవరి 14 అమృత్ తెలంగాణ సారంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియ కో ఆర్డినేటర్ సాక్ పెల్లి సురేందర్ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సాగించిందని, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారి పటిష్ట వ్యూహం, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో భారీ విజయంసాధ్యం అయిందని నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియ కో ఆర్డినేటర్ సాక్ పెల్లి సురేందర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజల అందించిన దీవెనలు మరువలేమని, మున్సిపల్ ఎన్నికల ఫలితాలు మరింత బాధ్యతలు పెంచాయని, నూతన ఉత్సాహంతో ప్రజలకు మరిన్ని సేవలు అందిస్తామని సాక్ పెల్లి సురేందర్ గారు తెలిపారు. ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో పార్టీ శ్రేణులు అందరూ కలిసికట్టుగా చేసిన కృషి, ప్రజల ఆశీర్వాదాలతో కాంగ్రెస్ పార్టీకి భారీ విజయం చేకూరిందని సాక్ పెల్లి సురేందర్ గారు వివరించారు. బీ.ఆర్.ఎస్. పార్టీ నాయకులు హరీష్ రావు, కే.టీ.ఆర్., బీజేపీ నాయకులు ఎన్నో కుట్రలు, తప్పుడు ప్రచారాలు చేసినా ప్రజలు వాటిని తిప్పికొట్టారనిసాక్ పెల్లి సురేందర్ అన్నారు. ఇకనైనా బీ ఆర్ ఎస్, బీజేపీ నాయకులు తప్పుడు ప్రచారాలు మానుకుని ప్రజల కోసం పని చేయాలని సాక్ పెల్లి సురేందర్ సూచించారు. తన నియోజకవర్గ వనపర్తి, పెబ్బేరు మున్సిపల్ లతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలకు సాక్ పెల్లి సురేందర్ గారు ధన్యవాదాలు తెలిపారు.



చాక్ పెల్లి సురేందర్

# మున్సిపల్ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన బిజెపి కౌన్సిలర్ను సన్మానం

నిర్మల్ జిల్లా బైంసా ఫిబ్రవరి 14 అమృత్ తెలంగాణ బైంసా టౌన్ 13 న విడుదలయినటువంటి మున్సిపల్ ఎన్నికల ఫలితాలలో గెలుపొందిన లి22 వ వార్డ్ అభ్యర్థి అల్లెం లక్ష్మి ( దిలీప్ ) కు ఘనంగా సన్మానించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భోస్లె మోహన్ రావు పటిల్, భైంసా ఎన్నికలలో గెలిచిన ప్రతి ఒక్క హిందుత్వ అభ్యర్థులకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు



నూతన కౌన్సిలర్లు సన్మానించిన ప్రజా ట్రస్ట్ చైర్మన్ మోహన్ రావు పటేల్

# సుంకిడి యువత ఆధ్వర్యంలో శివరాత్రి సందర్భంగా ఏర్పాటు చేసిన వాలీబాల్ టోర్నమెంట్ను ముఖ్య అతిథిగా హాజరై స్థానిక సర్పంచ్ రాథోడ్ గణపతి తో కలిసి ప్రారంభించిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్

## శివరాత్రి సందర్భంగా సుంకిడి శివాలయంలో ప్రత్యేక పూజలు చేసి పోటీలు ప్రారంభించిన ఆడే గజేందర్



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ, పండుగల సందర్భాల్లో యువత క్రీడా పోటీలను నిర్వహించడం అభినందనీయమని అన్నారు. క్రీడలు శారీరక దారుఢ్యాన్ని పెంపొందించడమే కాకుండా ఐక్యత, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని తెలిపారు ఆయన వెంట నాయకులు సిరికొండ సర్పంచ్ బొడ్డు దత్తాద్రి,సిరికొండ మాజీ జడ్పీటీసీ రఘురాం,ఉప సర్పంచ్ తోకల రాజు, సిరికొండ మండల అధ్యక్షుడు షేక్ ఇమామ్, సీనియర్ నాయకులు మాధవ్ పటేల్, షేక్ ఇమామ్,మహిళా నాయకురాలు శ్రీలత, గ్రామ పటేల్,దేవరి,మహాజన్. నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి,నాయకులు యండి సద్దాం,కంచం లక్ష్మణ్, భూపతి, మౌలానా తదితరులు పాల్గొన్నారు



శివాలయం దర్శించుకున్న ఆడే గజేందర్

# మహాశివరాత్రికి మహా బందోబస్తు : జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల

అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ రేపు మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లాలోని ముఖ్య శివాలయాలలో భక్తులు భారీ సంఖ్యలో దర్శనార్థం తరలివచ్చే అవకాశం ఉన్నందున, జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విస్తృత భద్రతా ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ తెలిపారు. జిల్లాలోని ప్రత్యేకంగా కదిలే పాపహరేశ్వర స్వామి దేవాలయం, బాబాపూర్ రాజరాజేశ్వర స్వామి దేవాలయం,బూరుగుపల్లి రాజరాజేశ్వర స్వామి దేవాలయం,దస్తురాబాద్ మండలంలోని శివాలయం, నిర్మల్ పట్టణంలోని వెంకటాద్రి పేట, శివకోటి మందిరం, నగరేశ్వర వాడతో పాటు జిల్లాలోని ఇంకా ఇతర ప్రధాన శివాలయాలకు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకొని పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయబడిందని లిజిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల తెలియ జేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకుంటూ,మహిళలు మరియు వృద్ధుల కోసం ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేయడం,రద్దీ నియంత్రణకు ట్రాఫిక్ నియంత్రణ చర్యలు,దేవాలయ పరిసరాల్లో నిరంతర పోలీస్ పహారా,సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ,వంటి చర్యలు అమలు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల తెలిపారు.




నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల

# అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు అందిస్తాం..

బజార్ హాత్నూర్ :అమృత్ తెలంగాణ: అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు అందిస్తామని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ అన్నారు. శనివారం మండలంలోని భూతాయి గ్రామానికి చెందిన పాడ్వాల్ ప్రహ్లాద్ నూతన ఇందిరమ్మ ఇళ్లు గృహ గృహప్రవేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ.. ప్రతి పేదవాడి సొంతింటి కల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో నెరవేర్చడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రజాక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జెల్కే పాండురంగ్, మోర్కండి సర్పంచ్ తొడసం నాందేవ్, నాయకులు కళ్యాం విఠల్, సూర్యవంశీ పండురంగ్, పాడ్వాల్ రాజు, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి, యండి సద్దాం, ఉన్నారు.



# సైబర్ నేరాలను, అవగాహనతోనే నివారణ సాధ్యం

సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన తప్పనిసరి.
సైబర్ నేరగాళ్లు. మోసగిస్తున్న తీరూ తెలుసుకుంటూ, అప్రమత్తతతో ఉండాలి.
సైబర్ నేరం జరిగిన వెంటనే 1930 కి సంప్రదించాలి.
ఏపీకే ఫైల్స్, ఏఐ వీడియో మెసేజెస్, జాబ్ ఫ్రాడ్, లోన్ ఫ్రాడ్,
ఈ కామర్స్ ఫ్రాడ్, కస్టమర్ కేర్ ఫ్రాడ్, స్టాక్ మార్కెట్ ఫ్రాడ్ ఇలాంటివి చాలామనీ లో ఉన్న సైబర్ నేరాలు.
ఈవారం సైబర్ క్రైమ్ నందు 16 ఫిర్యాదులు నమోదు.
ఆర్థిక నేరాలలో గోల్డెన్ హవర్ ముఖ్యమైనది.
జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్


అదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : దేశవ్యాప్తంగా సైబర్ నేరగాళ్లు వివిధ నూతన పద్ధతులలో ప్రజలను మోసగిస్తున్న సందర్భాలలో ప్రజలకు అవగాహన అప్రమత్త తప్పనిసరిగా ఉండాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలియజేశారు. శనివారం పోలీసు ముఖ్య కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేస్తూ, ప్రజలు ఆర్థిక సైబర్ నేరాలకు మోసపోయిన వెంటనే సైబర్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 లేదా జాతీయ సైబర్ క్రైమ్ వెబ్సైట్ నందు ఫిర్యాదులను నమోదు చేయాలని తెలిపారు. ఆర్థిక నేరాలలో గోల్డెన్ హవర్ ముఖ్యమైనదని మోసపోయిన వెంటనే గ్రహించి ఫిర్యాదు చేసిన యెడల, మోసపోయిన డబ్బు ఎక్కువ శాతం తిరిగి వచ్చే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. సైబర్ నేరగాళ్లు ప్రస్తుత సమాజంలో ఏపీకే ఫైల్స్ ద్వారా మొబైల్ హ్యాకింగ్ పాల్పడుతూ, ఏఐ ఆధారిత వీడియో మెసేజ్ ల ద్వారా మోసం చేస్తున్న తీరు ప్రబలిందని వాటిపట్ల అప్రమత్తతో వ్యవహరించాలని సూచించారు. అదేవిధంగా సైబర్ నెరగాళ్లు ఐపిఓ ద్వారా ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్ చేస్తుంటారని, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ఫీజులు చెల్లించాలంటూ మోసం చేస్తుంటారని తెలిపారు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చు అని స్టాక్ మార్కెట్లో థర్డ్ పార్టీ అప్లికేషన్ల ద్వారా ఇన్వెస్ట్మెంట్ చేసి మోసం చేస్తుంటారని. ఆన్లైన్ నందు నకిలీ కస్టమర్ కేర్ నెంబర్లను ఉంచి వాటి ద్వారా మోసం చేసే ప్రయత్నం జరుగుతుందని తెలిపారు. అత్యవసర సమయంలో ఎలాంటి పత్రాలు లేకుండా తక్కువ రుసుముతో ఎక్కువ డబ్బును లోన్ ద్వారా అందిస్తామంటూ నమ్మబలికి మోసం చేసే ప్రయత్నం జరుగుతుందని తెలిపారు. ఈవారం సైబర్ క్రైమ్ నందు 16 ఫిర్యాదులు అందాయని తెలియజేశారు.

జిల్లాలో నమోదైన పలు కేసుల వివరాలు.

ఆదిలాబాద్ టు టౌన్ పరిధిలోని ఒకరికి బిజినెస్ ఇన్వెస్ట్మెంట్ అంటూ లింకు ద్వారా తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చని నమ్మబలికి సైబర్ నెరవేర్లు లక్ష ఇరవై వేల రూపాయలను మోసం చేయడం జరిగింది.

ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆన్లైన్లో అమ్మాయి పరిచయమై తన ద్వారా 2.7 లక్షల రూపాయలను ఆన్లైన్ నందు ఇన్వెస్ట్ చేయించి, లాభాలు చూయించి, చివరికి డబ్బులను తీసుకుందామంటే రాకపోవడంతో మోసపోయిన ని గ్రహించిన బాధితుడు ఫిర్యాదు చేయడం జరిగింది.

నకిలీ ఏపీకె ఫైల్స్ లింకుల ద్వారా పట్టణానికి చెందిన ఒకరు తన అకౌంట్ వివరాలను నకిలీ లింక్ నందు పొందుపరచడంతో తన అకౌంట్ నుండి 13వేల రూపాయలను సైబర్ నేరగాళ్లు తస్కరించడం జరిగింది.

ఉట్నూర్ కు చెందిన బాధితుని వద్ద ముద్ర లోన్ వచ్చిందని బాధితుని వద్దనుండి విడతలవారీగా ఫీజులు అంటూ 70 వేల రూపాయలను మోసం చేయడం జరిగింది. ప్రజలు అప్రమత్తతో వ్యవహరించాలని ఎలాంటి సమస్యలున్న జాతీయ హెల్ప్ లైన్ నెంబర్ 1930 లేదా సైబర్ క్రైమ్ వెబ్సైట్ నందు ఫిర్యాదులను నమోదు చేయాలని తెలిపారు.

# నిందితులు కోర్టుకు హాజరు అయ్యేవిధంగా పర్యవేక్షించాలి.

కోర్టుల నందు శిక్షల శాతం పెరిగేలా కృషి చేయాలి
రౌడీషీటర్స్, సస్పెక్ట్ షీటర్స్ కేసుల పై సమీక్ష.
ప్రతి ఒక్క కేసు పై సీఐ పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలి.
ప్రతి కేసులో కోర్టు నందు ట్రయల్ ప్రారంభం అయ్యే విధంగా కృషి చేయాలి.
కోర్టుకు హాజరు కానీ నిందితులకు వారిపై నాన్ బెయిలబుల్ వారెంట్లు వచ్చే విధంగా చేయాలి.
జిల్లా స్థాయి కోర్టు డ్యూటీ అధికారులతో సమీక్ష సమావేశం.
జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్






అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ : శనివారం స్థానిక పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల కోర్టు డ్యూటీ అధికారులతో మరియు సిఐలు, డీఎస్పీ స్థాయి అధికారులచే జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో నమోదైన ప్రతి ఒక్క కేసులో నిందితులు కోర్టుకు హాజరు అయ్యేవిధంగా సమన్లను జారీ చేయాలని సూచించారు. కోర్టులో నందు సమన్సు పెండింగ్ లేకుండా పర్యవేక్షించాలని అధికారులకు తెలియజేశారు. ముఖ్యంగా జిల్లాలో ఉన్న రౌడీషీటర్స్ మరియు సస్పెక్ట్ షీటర్స్ లపై నమోదైన కేసుల స్థితిగతులు కేసుల పరిస్థితిపై పూర్తి స్థాయిలో సమీక్షించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ నిందితులు తప్పించుకోవడానికి లేకుండా చూడాలన్నారు. కోర్టుకు హాజరు కాని వారిపై ఎన్ బి డబ్ల్యూ లను తీసుకొని తగు చర్యలను చేపట్టాలన్నారు. ప్రతి వారం సర్కిల్ కార్యాలయంలో సర్కిల్ అధికారి చే సమావేశం ఏర్పాటు చేసి వారం రోజులలో జరిగిన కేసుల దర్యాప్తు పురోగతిపై పూర్తి క్షుణ్ణంగా పర్యవేక్షించాలని సూచించారు. పోలీస్ స్టేషన్లో వారిగా జరుగుతున్న ప్రతి ఒక్క కేసుపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని కోర్టు డ్యూటీ అధికారులకు సూచించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన కోర్టు డ్యూటీ అధికారులకు నగదు రివార్డులను, ప్రశంసా పత్రాలను అందజేసి ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా కోర్టుల నందు నేరస్తులకు శిక్షలు పడుతూ ఉన్న సందర్భంలో సమాజం సన్మార్గం వైపు ప్రయాణించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, కోర్టుల నందు శిక్షలు పడే విధంగా కృషి చేయాలని సూచించారు. సమాజంలో నేరాల శాతంతో పాటు శిక్షల శాతం పెరుగుతూ ఉన్నప్పుడు నేరస్తులు నేరాలను చేయడానికి జంకుతారని సూచించారు. కోర్టు డ్యూటీ అధికారం సక్రమంగా విధులు నిర్వహించినప్పుడు, నేరస్తులకు శిక్షలు పడి నేరాలు తగ్గే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఛార్జ్ షీట్ దాఖలు చేసే సమయంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తిగా సమర్పించాలి. లోక్ అదాలత్ నందు రాజీ పడే కేసులను కోర్టు ద్వారా పరిష్కరించాలని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, శిక్షణ ఐపిఎస్ రాహుల్ కాంత్, జిల్లా సీఐలు, ఎస్ఐలు, కోర్టు డ్యూటీ అధికారులు, లైసెన్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీ.ఆర్.ఎస్ అభ్యర్థులు క్రియాశీలక పాత్ర ను పోషించారని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. ఎక్కడ కూడా బి ఆర్ఎస్ పార్టీపై ప్రజాధర తగ్గలేదన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి జోగు రామన్న

అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు అధికార బలంతో ఎంఐం ను ఓడించేందుకు శాయశక్తులా కృషి చేసిన... బీ.ఆర్.ఎస్ పార్టీకి ప్రజల పట్ల విశేషమైన ఆదరణ ఉందని..మాజీమంత్రి జోగురామన్న అన్నారు....మున్సిపల్ ఎన్నికల్లో వచ్చే ఫలితాల ఆధారంగా బీ.ఆర్.ఎస్ అభ్యర్థులు క్రియాశీలక పాత్ర పోషించనున్నట్లు తెలిపారు... ప్రజలు ప్రస్తుతం మార్పు కోరుకుంటున్నారని అయినప్పటికీ బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఎన్నికల్లో అధికార బలాన్ని చూపాయని పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నేరవేర్చేంత వరకు నిరంతర పోరాటాలు చేపడతామని, ప్రజానికానికి అండగా నిలుస్తామని స్పష్టం చేశారు.. బరిలో నిలిచి గెలిచినా ఓడిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు.. ప్రజలతో ఉండడమే నిజమైన గెలుపు అని ప్రతి ఒక్కరూ సందేశాన్ని ఇచ్చారు.... తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ ఆస్పత్రిపై రోగులకు భరోసా కల్పించాలి: ఎమ్మెల్యే



అచ్చంపేట :అమృత్ తెలంగాణ: పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రి పై రోగులకు భరోసా కల్పించాలని, విధులను నిర్లక్ష్యం చేస్తున్న వైద్యులను సహించేది లేదు. ఇష్టం ఉంటే పని చేయండి..! లేదంటే వెళ్లిపొండి అని వైద్యులపై డాక్టర్ వంశీకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం మధ్యాహ్నం ఆసుపత్రిలో వైద్య సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ఆస్పత్రిలో ఓపి సక్రమంగా నిర్వహించడం లేదని వైద్యులు అందుబాటులో ఉండడం లేదని నా దృష్టికి వచ్చింది కచ్చితంగా ఉదయం 9 నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు డ్యూటీ డాక్టర్ అందుబాటులో ఉండాలన్నారు. అదేవిధంగా రాత్రి 9 గంటల నుంచి ఉదయం 9 గంటల వరకు నైట్ డ్యూటీ డాక్టర్ ఆస్పత్రిలో ఉండాలన్నారు.

(కాల్ డ్యూటీ) ఫోన్ చేసి పిలిపించే విధానం బంద్ చేయాలని ఆదేశించారు. 75 బెడ్ల అనుమతి ఉన్న ఆసుపత్రికి పదిమంది డాక్టర్లు, 42 మంది సిస్టర్లు, 36 మంది శానిటేషన్ సిబ్బంది, 8 మంది వార్డ్ బాయిలు,మొత్తం 120 మంది సిబ్బంది పనిచేస్తున్నారు. అయినప్పటికీ రోగులకు సరైన సమయంలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండలేదని మండిపడ్డారు. ప్రస్తుతం 75 బెడ్ల నుంచి 108 బెడ్ల వరకు ఆసుపత్రి అప్ గ్రేడ్ అయిందని త్వరలోనే బ్లడ్ బ్యాంకు, ఐసియు సెంటర్ ఏర్పాటు చేస్తామన్నారు. ఆస్పత్రి గదులు, పరిసరాలు శానిటేషన్ సిబ్బంది పరిశుభ్రంగా ఉంచాలన్నారు.

వైద్యులు సమయపాలన పాటించలేదని తన దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆసుపత్రి సూపరి డెంటెడ్ శ్రీనివాసులు, మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసులు , వైద్య సిబ్బంది ఉన్నారు.

# మక్తల్ మున్సిపల్ పీఠం: దళితులకు అందని 'రాజ్యాధికారం'!




మక్తల్ : అమృత్ తెలంగాణ:ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో రాజకీయంగా ఎంతో చైతన్యం ఉన్న మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో ఒక విచిత్రమైన, విచారకరమైన పరిస్థితి నెలకొంది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు దాటినా, రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లు కాగితాలకే పరిమితమవుతున్నాయా? అన్న సందేహం ఇక్కడి దళిత సామాజిక వర్గంలో వ్యక్తమవుతోంది. గ్రామ పంచాయితీ కాలం నుండి నేటి మున్సిపాలిటీ వరకు, మక్తల్ పీఠం దళితులకు "అందని ద్రాక్ష"గానే మిగిలిపోయింది.

పంచాయితీ నుంచి మున్సిపాలిటీ దాకా.. అదే వివక్ష!

1950వ దశకంలో గ్రామ పంచాయితీ వ్యవస్థ ఏర్పడిన నాటి నుండి నేటి వరకు మక్తల్‌లో ఎందరో సర్పంచ్‌లు మారారు, పాలకవర్గాలు మారాయి. కానీ, ఏనాడూ ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి సర్పంచ్‌గా గానీ, కనీసం ఉప సర్పంచ్‌గా గానీ బాధ్యతలు చేపట్టే అవకాశం రాలేదు.

వార్డులకే పరిమితం: ఇక్కడి రాజకీయ సమీకరణాలు, రిజర్వేషన్ల రోస్టర్ పాయింట్ల మాయాజాలంలో దళిత నాయకులు కేవలం వార్డు సభ్యులుగా లేదా ప్రధాన పార్టీల అనుచరులుగానే మిగిలిపోవాల్సి వస్తోంది.

మున్సిపాలిటీగా మారినా తీరని లోటు: పంచాయితీ మున్సిపాలిటీగా పదోన్నతి పొందితే తమ తలరాత మారుతుందని ఆశించిన దళిత వర్గాలకు, తొలి, మలి ఎన్నికల్లోనూ రిజర్వేషన్ల కేటాయింపు నిరాశనే మిగిల్చింది.

ఓటర్లుగా ఉన్నా.. ఓనర్లు కాలేరా?

మక్తల్ మున్సిపాలిటీలో దాదాపు 18% పైగా జనాభా కలిగిన ఎస్సీ సామాజిక వర్గం, ఎన్నికల ఫలితాలను శాసించే స్థాయిలో ఉంది. అయినప్పటికీ, "రొటేషన్ పద్ధతి" పేరుతో అత్యున్నత పీఠం వీరికి దక్కకుండా పోతోందన్నది స్థానిక నేతల ఆరోపణ.

"మమ్మల్ని కేవలం ఓటు బ్యాంకుగా చూస్తున్నారే తప్ప, పాలనా పగ్గాలు అప్పగించే విషయంలో అన్ని పార్టీలు విఫలమవుతున్నాయి" అని దళిత సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రేపటి ఎన్నికలు: కాంగ్రెస్‌లో దళిత గళం బలపడుతుందా?

సోమవారం జరగనున్న మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలు ఇప్పుడు ఉత్కంఠ రేపుతున్నాయి. ఈసారి రాజకీయ చిత్రం ఇలా ఉంది:

కాంగ్రెస్ గెలిచిన 12 స్థానాల్లో, 3, 10వ వార్డుల్లో దళిత అభ్యర్థులు జనరల్ స్థానాల నుండి పోటీ చేసి అద్భుత విజయం సాధించారు. మరో ఇద్దరు రిజర్వేషన్ కోటాలో 5, 8 వార్డులలో గెలిచారు. అంటే పార్టీ బలాబలాల్లో దళిత సామాజిక వర్గం కీలకంగా ఉంది.

డిమాండ్: వైస్ చైర్మన్ పదవికైనా మొగ్గు చూపేనా?

చైర్మన్ పదవి రిజర్వేషన్ల పరంగా దక్కకపోయినా, కనీసం వైస్ చైర్మన్ పదవినైనా దళిత సామాజిక వర్గానికి కేటాయించి 'సామాజిక న్యాయం' చేయాలని ఆ వర్గం గట్టిగా డిమాండ్ చేస్తోంది.

జనరల్ స్థానాల్లో గెలిచిన సత్తా ఉన్న తమకు, పదవుల కేటాయింపులో ప్రాధాన్యత ఇవ్వకపోతే తిరుగుబాటుకు కూడా వెనుకాడరాదని కొందరు సామజిక వర్గం సీనియర్ నాయకులు హెచ్చరిస్తున్నారు.

రాజ్యాంగబద్ధంగా దక్కాల్సిన గౌరవం కోసం ఈసారి గట్టిగా పోరాడాలని దళిత నాయకత్వం నిర్ణయించుకుంది.

మక్తల్ గడ్డపై దళిత నాయకత్వం మున్సిపల్ పీఠాన్ని అధిరోహించాలంటే, అది రాజకీయ పార్టీల చిత్తశుద్ధి మీద మాత్రమే ఆధారపడి ఉంది. మరి సోమవారం జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ అధిష్టానం సామాజిక న్యాయం వైపు నిలబడుతుందో లేదో చూడాలి.

# చండూర్ మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దుతా



చండూర్ : అమృత్ తెలంగాణ: చండూర్ మున్సిపల్ పట్టణాన్ని అన్ని రంగాల్లోనూ, ఆదర్శంగా తీర్చిదిద్దుతా అని ఆరో వార్డ్ చైర్మన్ అభ్యర్థి డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు. ఈ సందర్భంగా ఆరో వార్డు సభ్యులకు తన నమ్మకం పై గెలిపించినందుకు తనను విశ్వసించి ఓటు వేసిన వారికే కాకుండా, ఓటు వేయని వారికీ కూడా కృతజ్ఞతలు అని తెలిపారు. 6వ వార్డు అభివృద్దే నా లక్ష్యం. ప్రజల ఆశలను నెరవేర్చేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. మున్సిపల్ పట్టణానికి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో ప్రత్యేక నిధులు కేటాయించి మున్సిపల్ పట్టణాన్ని అన్ని రంగాల్లో, మౌలిక వసతులు కల్పిస్తానని తెలిపారు. ఈ విజయం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కృషి ఎన్నికల ఫలితమని ఆయన అభిప్రాయపడ్డారు. ఎన్నికల ప్రచారంలో తనకు అండగా నిలిచిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# అధిక ధరలకు ఎరువులను విక్రయిస్తే చర్యలు

కుభీర్ :అమృత్ తెలంగాణ: మండలంలోని ఎరువుల వ్యాపారులు రైతుల వద్ద అధికంగా వసూలు చేస్తున్నారని వ్యవసాయదారులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎరువుల అసలు ధర రూ.266 మాత్రమే ఉంది. అయితే ఇక్కడి వ్యాపారాలు రూ.350 నుంచి 370 వరకు అధికంగా వసూలు చేస్తున్నారని వారు తెలిపారు. ఈ విషయమై శనివారం రైతులు మండల వ్యవసాయ అధికారి సారికకు ఫిర్యాదు చేశారు. అధికంగా వసూలు చేస్తున్న యజమానులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వెంటనే స్పందించిన అధికారి సారిక శనివారం మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎరువుల దుకాణ దారులతో ఆమె మాట్లాడుతూ.. యూరియాను అధిక ధరలకు విక్రయించకూడదని హెచ్చరించారు. ముందుగా రైతులు బుకింగ్ యాప్ ద్వారా ఎరువులు బుక్ చేసుకుని, యూరియాను తీసుకువెళ్లాలని సూచించారు. అదేవిధంగా గత రెండు రోజుల కింద యూరియా అధిక ధరలకు విక్రయించడం జరుగుతుందన్న విషయాన్ని తెలుసుకొని పరిశీలించగా అక్కడ నిజా నిర్ధారణలు తేలడంతో శ్రీరామ ఫెర్టిలైజర్సు దుకాణం లైసెన్సును రద్దు చేశామని తెలిపారు. అయితే ముందుగా బుక్ చేసుకున్న రైతుల కోసం ఎరువులను ఇచ్చేందుకే నేడు దుకాణం తెరిచి ఉంచారని, రేపటినుండి ఈ దుకాణాన్ని మూసివేయాలని ఆదేశించారు.

# జీనియస్ లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే..



భువనగిరి :అమృత్ తెలంగాణ: పట్టణంలోని జీనియస్ పాఠశాలలో శనివారం యూకేజీ విద్యార్థులకు ఘనంగా గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ బి సూర్యనారాయణ రెడ్డి, చైర్మన్ పడాల శ్రీనివాస్, డైరెక్టర్ తోట శ్రీధర్ హాజరై, జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం విద్యార్థులకు పట్టాలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ డాక్టర్ బి సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ.. విద్యారంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థులకు మా ఉపాధ్యాయులు నూతన విద్యా విధానంతో పాఠాలు బోధిస్తున్నామని అన్నారు.

అన్ని రంగాలలో విద్యార్థులు రాణించడానికి వారిని ప్రోత్సహిస్తూ వారిలో నైపుణ్యాన్ని పెంపొందిస్తున్నామని అన్నారు. యూకేజీ విద్యార్థులకు ఇలాంటి గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని నిర్వహించడం వల్ల విద్యార్థులు తల్లిదండ్రులు ఎంతో అనుభూతిని పొందుతారని అన్నారు. చైర్మన్ పడాల శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులకు కావలసిన అన్ని వసతులతో పాటు వనరులను సమకూర్చి విద్యార్థులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా విశాలమైన తరగతి గదులు క్రీడాస్థలాలు ఏర్పాటు చేసి విద్యార్థులను అన్ని రంగాలలో ముందు ఉంచడానికి మా యాజమాన్యం ఎప్పుడు ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ తోట శ్రీధర్, ప్రిన్సిపల్ బి స్వర్ణలత, ఏవో జి రవి, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# 7వ వార్డ్ ప్రజలకు కృతజ్ఞతలు



చండూరు .అమృత్ తెలంగాణ: చండూర్ పట్టణ పురపాలక సంఘ ఎన్నికల్లో 7వ వార్డు నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కోడి సుష్మ వెంకన్న ఘనవిజయం సాధించారు. ఈ సందర్భంగా ఆమె వార్డు ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తన గెలుపునకు సహకరించిన ప్రతి ఓటరికి ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తనను విశ్వసించి ఓటు వేసిన వారికే కాకుండా, ఓటు వేయని వారికీ కూడా కృతజ్ఞతలు అని తెలిపారు. 7వ వార్డు అభివృద్ధే నా లక్ష్యం. ప్రజల ఆశలను నెరవేర్చేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. వార్డులో మౌలిక వసతుల అభివృద్ధి, పారిశుధ్యం, తాగునీటి సరఫరా, రహదారుల మెరుగుదల వంటి సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుని పనిచేస్తానని తెలిపారు. ప్రజల సహకారంతో ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు.

ఈ విజయం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కృషి ఎన్నికలు. ఫలితమని ఆమె అభిప్రాయపడ్డారు. ఎన్నికల ప్రచారంలో తనకు అండగా నిలిచిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# గీత కార్మికుల ఎక్స్‌గ్రేషియా నిధులు విడుదల చేయాలి



భువనగిరి :అమృత్ తెలంగాణ: తెలంగాణ రాష్ట్రంలో కల్లుగీత వృత్తిలో ప్రమాదవశాత్తు తాటి చెట్టు పైనుండి క్రిందపడి ప్రమాదాలకు గురై మృతి చెందిన తీవ్రంగా గాయపడి మంచాలకే పరిమితమైన సుమారు 800 మంది కల్లుగీత కార్మికులకు రెండు సంవత్సరాలుగా ఎక్స్ గ్రేషియా మంజూరైన వారికి రావాల్సిన 13 కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసి బాధిత కుటుంబాలకు తక్షణమే అందించాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొలగాని జయరాములు ప్రభుత్వాన్ని కోరారు. శనివారం రోజున భువనగిరి పట్టణంలోని వైయస్సార్ ఫంక్షన్ హాల్లో కల్లుగీత కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ సమావేశము సంఘం జిల్లా అధ్యక్షులు రాగీరు కృష్ణయ్య అధ్యక్షతన నిర్వహించగా, హాజరై మాట్లాడారు.

చేతివృత్తులలోని అత్యంత ప్రమాదకరమైన వృత్తి కల్లుగీత వృత్తి అని ఈ వృత్తిని ఎన్ని ప్రభుత్వాలు మారినా ఆధునికరించాలని శ్రద్ధ పెట్టకపోవడం వల్ల వృత్తిలో ప్రమాదాలు జరిగి సంవత్సరానికి వందలాది మంది గీత కార్మికులు చనిపోవడం గాయపడడం జరుగుతుందని ఇప్పటికైనా ప్రభుత్వాలు కల్లుగీత కార్మికులను ఓటు బ్యాంకుగా మాత్రమే చూడకుండా వారి వృత్తిని ఆధునికరించి వారి సంక్షేమానికి బడ్జెట్లో 5000 కోట్ల రూపాయలు కేటాయించి వృత్తిరక్షణ చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం ఇటీవల రెండు సంవత్సరాలుగా వృత్తిలో ప్రమాదానికి గురై చనిపోయిన గాయపడిన 800 మంది గీత కార్మికులకు రావాల్సిన పెండింగ్ ఎక్స్గ్రేషియాలకు 13 కోట్లు రూపాయలు కేటాయించడంలో కూడా నిర్లక్ష్యం వహించడం సిగ్గుచేటని తెలిపారు.

ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం గీత కార్మికుల సంక్షేమానికి అనేక రకాల వాగ్దానాలు తన మేనిఫెస్టోలు ఇచ్చి రెండు సంవత్సరాలు గడిచిన ఇప్పటివరకు వాటిని అమలు చేయలేకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వానికి గీత కార్మికుల పట్ల ఉన్న నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. ఒకవేళ గీత కార్మికుల పెండింగ్ ఎక్స్గ్రేశాలు నిధులు విడుదల చేయకపోతే తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 17న ఇందిర పార్క్ వద్ద రాష్ట్ర కమిటీ సభ్యుల సామూహిక నిరాహార దీక్ష కార్యక్రమం చేపడుతున్నామని ఇట్టి కార్యక్రమానికి వేలాది మంది గీత కార్మికులు హాజరై ప్రభుత్వానికి కనువిప్పు కలిగేల ఉద్యమించాలని కోరారు.

ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు గాజుల ఆంజనేయులు, అంతటి అశోక్, జిల్లా ఉపాధ్యక్షులు భావండ్లపల్లి బాలరాజు, బత్తుల లక్ష్మయ్య, సుధాగాణి రామచంద్రయ్య, కొక్కొండ లింగయ్య, సహాయ కార్యదర్శి పల్సము స్వామి, జిల్లా కమిటీ సభ్యులు రాంపల్లి సోములు, మచ్చ భాస్కర్, కునురు మల్లేష్, మారగొని శ్రీరామమూర్తి, పబ్బతి మల్లేష్, చెరుకు బాలరాజు, ఋషి గంపల పరుశరాములు, రంగ కొండల్ లు పాల్గొన్నారు.

# యాదాద్రి ఆరు మున్సిపాలిటీలో కాంగ్రెస్ విజయం




ఆలేరు : అమృత్ తెలంగాణ: యాదాద్రి భువనగిరి జిల్లాలో జరిగిన ఎన్నికల్లో ఆరు మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ విజయ బావుట ఎగరవేసిందని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. ఆలేరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం పట్టణ అధ్యక్షుడు ఎంఏ ఎజాజ్ అధ్యక్ష తన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన ద్వారా కాంగ్రెస్ పార్టీ ప్రజలకు మరింత చేరువైందన్నారు.జిల్లాలోని అన్ని చైర్మన్ స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడం ఇందుకు నిదర్శనం అన్నారు.

గతంలో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో జిల్లాలో అత్యధిక స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకున్న విషయం గుర్తు చేశారు. రాబోయే జెడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికల్లో కూడా ఇది పునరావృతం అవుతుందన్నారు.సామాజిక పొందుకలో కొందరికి సీట్లు రానివారు అధైర్య పడాల్సిన పని లేదన్నారు.మార్కెట్ కమిటీ పి ఎ సి ఎస్ కార్పొరేషన్లుల లో నామినేట్ పోస్టులలో వారికి అవకాశం ఉంటుందన్నారు. బిఆర్ఎస్ పార్టీ. బిజెపికి లోపాయికారిగా సహకరించడం వల్లే యాదిరిగుట్టలో ఆ రెండు సీట్లు బిజెపికి వచ్చాయి.కేవలం ఒకే ఒక సీటు బీఆర్ఎస్ పరిమితమైందన్నారు. ఆలేరులో 54 శాతం ఓట్లు కాంగ్రెస్ పార్టీ వైపు వస్తే బీఆర్ఎస్ కు కేవలం 34 శాతం ఓట్లే వచ్చాయని20 శాతం ఓట్లతో కాంగ్రెస్ చాలా ముందున్న విషయం ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాల వల్ల ప్రజా ప్రభుత్వం ప్రజ పాలన ద్వారా ప్రజల మన్ననలు పొందుతుందన్నారు.

ఆలేరులో కాంగ్రెస్ పార్టీని ఓడించేందుకు మాజీ ఎమ్మెల్యేలు సునీత మహేందర్ రెడ్డి బిక్షమయ్య గౌడ్ కల్లూరు రామచంద్రారెడ్డి ఎన్ని కుయుక్తులు పన్నిన ప్రజలు మూడు సీట్లకు పరిమితం చేశారన్నారు. గొంగిడి మహేందర్ రెడ్డి ప్రెస్ మీట్ పెట్టి బిఆర్ఎస్ క్లీన్ షిప్ చేస్తుందని ప్రగల్భాల్ పలికావు రెండు మున్సిపాలిటీల్లో కేవలం నాలుగు స్థానాలకు నీ పార్టీనీ పరిమితం చేశావెందుకు అని ప్రశ్నించారు. కమ్యూనిస్టులు కాంగ్రెస్ ధైర్యంగా ప్రజల ముందుకు వెళ్లి 16 స్థానాలు కైవసం చేసుకుందన్నారు. బిజెపికి అవయవ దానం చేసి నాలుగు స్థానాలు గెలిపించవన్నారు. ధైర్యం ఉంటే బిజెపి బిఆర్ఎస్ కలిసి పోటీ చేయొచ్చు కదా అని హెద్దేవ చేశారు. రెండు మున్సిపాలిటీలో 24 స్థానాల్లో 67% కౌన్సిలర్లుగా కాంగ్రెస్ వైపు నుండి గెలిస్తే బిజెపి బీఆర్ఎస్ చీకటి ఒప్పందం చేసుకొని కూడా 33 శాతానికి కౌన్సిలర్లుగా ఎనిమిది సీట్లకు పరిమితమయ్యారని బిఆర్ఎస్ కనీస పోటీ ఇవ్వలేకపోయింది అన్నారు.


గుట్ట ఆలేరు లో ఓటేసి గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు చెప్పారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమిష్టి కృషి వల్ల ఈ విజయం జశీఅజవతీయ్ఞ్అశీఅ వీరితోపాటు మహిళా కార్పొరేషన్ చైర్ పర్సన్ బండ్రు శోభారాణి, టి పి సి పి కార్యదర్శి జగన్, ఉపేందర్ రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ వెంకట స్వామి, ఆలేర్ పట్టణ అధ్యక్షుడు ఎంఏ ఎజాజ్, సిపిఐఎం పట్టణ కార్యదర్శి ఎం ఏ ఎక్బల్, సిపిఐ మండల కార్యదర్శి చెక్క వెంకటేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏగ్గిడి యాదగిరి, కట్టెగొమ్ముల సాగర్ రెడ్డి, ఎమ్మెస్ పాల్గొన్నారు.

# రుహాని టాలెంట్ గుర్తించాల్సిందే..!




చి.ల.సౌ సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన భామ రుహాని శర్మ. ఆ సినిమాలో స్ట్రాంగ్ ఉమెన్ గా రుహాని నటనకు మంచి మార్కులు పడ్డాయి. ఒక్క మూవీతోనే యూత్ లో రుహానికి మంచి ఫాలోయింగ్ ఏర్పడింది. ఇక ఆ తర్వాత రుహాని హిట్ సినిమాలో కూడ నటించింది. శైలేశ్ డైరక్షన్ లో విశ్వక్ సేన్ హీరోగా వచ్చిన హిట్ మూవీ కూడా అమ్మడి ఖాతాలో మరో హిట్ పడేలా చేసింది. ఆ తర్వాత డర్టీ హరి నూటొక్క జిల్లాల అందగాడు సినిమాల్లో కూడా నటించింది ఈ భామ. ఇక్కడే కాకుండా బాలీవుడ్ లో మ్యూజిక్ వీడియోలో కూడా రుహాని అదరగొట్టేసింది. ప్రస్తుతం ఆగ్రా మీట్ క్యూట్ సినిమాల్లో నటిస్తున్న రుహాని శర్మ గ్లామర్ షో చేయడంలో మాత్రం వెనకడుగు వెయట్లేదు. అమ్మడు చేస్తున్న ఈ షోకి రోజు రోజుకి తన ఫాలోవర్స్ పెరుగుతూ వస్తున్నారు. స్కిన్ షోలో నావెల్టీని జోడీస్తూ రుహాని చేస్తున్న ఫోటో షూట్ కి ప్రత్యేక ఆకర్షణ అవుతున్నారు నెటిజెన్లు. అంతేకాదు లేటెస్ట్ గా ఓ సాంగ్ కి డ్యాన్స్ చేస్తూ వీడియో చేసింది అమ్మడు. ఆ వీడియోని తన ఇన్ స్టా రీల్స్ లో షేర్ చేసింది. ఛాన్స్ దొరికితే ఎలాగోలా ప్రేక్షకులను మెప్పించాలని చూస్తున్న రుహాని శర్మ ప్రయత్నాలు వర్క్ అవుట్ అవుతున్నాయని చెప్పొచ్చు. అందం అభినయం రెండు కలగలిపి ఉన్న రుహానికి ఇంకా ఆశించిన స్థాయిలో గుర్తింపు రాలేదని చెప్పొచ్చు. తనకి ఇచ్చిన పాత్రలో మెప్పిస్తూ వస్తున్న రుహాని శర్మ స్టార్ సినిమా ఛాన్సుల కోసం ఎదురుచూస్తుంది. లేటెస్ట్ ఇన్ స్టా రీల్స్ తో సోషల్ మీడియాలో వైరల్ గా మారిన రుహాని శర్మ.

# హీరోయిన్ ని ఆకాశానికి ఎత్తేసిన శేష్!



అందమైన హీరోయిన్లు కనిపించేసరికి కొంత మంది హీరోలు మెలికలు తిరిగిపోవడం సహజమే. సహ నటులేన కాబట్టి ఆన్ సెట్స్ లో వాళ్లతో ఉన్న ర్యాపో కారణంగా చనువుగానూ స్పందిస్తుంటారు. ఇంకా ఎక్కువ సినిమాలకు కలిసి పనిచేస్తే మంచి స్నేహితులు అయిపోతుంటారు. నాగార్జున.. బాలయ్య... చిరంజీవి లాంటి వారు హీరోయిన్ల అందాన్ని ఉద్దేశించి సరదాగా వ్యాఖ్యానిస్తుంటారు. అయితే ఈ తరం హీరోల్లో ఆ క్వాలిటీ చాలా రేర్ గా నే కనిపిస్తుంది. బన్నీ...రానా..చరణ్ లాంటి వారు మినహా చాలా మంది హీరోయిన్ల గురించి మాట్లాడటం రెండు ముక్కల్లో తేల్చేస్తారు. తాజాగా యంగ్ హీరో అడవి శేషు మాత్రం సహనటి మీనాక్షి చౌదరి గురించి ఏకంగా స్టేజ్ పై చాలా సేపు మాట్లాడి ఫోకస్ అయ్యాడు. ఇద్దరు జంటగా హిట్ ది సెకెండ్ కేస్ లో నటిస్తోన్న సంగతి తెలిసిందే. ఈ సినిమా ప్రచారంలో భాగంగా శేష్...మీనాక్షి చౌదరిపై స్పెషల్ ఫోకస్ పెట్టినట్లు హైలైట్ అవుతోంది. బాంబే అమ్మాయిలా హాయ్ నమస్కారం.. వన్ ..టూ .. త్రీ చెప్పేసి కార్వాన్ ఎక్కేసి వెళ్లిపోతుందనుకున్నా. కానీ తను నమస్కారం చెప్పడంతో పాటు చాలా వరకూ చక్కగా తెలుగులో మాట్లాడింది. అందుకోసం భాష కొంచెం నేర్చుకుంది. టీజర్ రిలీజ్ కే ఇలా కష్టపడిదంటే సినిమా కోసం ఇంకెంత కష్టపడుతుందో చెప్పాల్సిన పనిలేదు' అన్నారు. శేషు ఇలా స్పందించడం కొత్తేం కాదు. గతంలో. శోభిత ధూళిపాళ విషయంలోనూ ఇలాగే స్పందించాడు. 'గుఢచారి' సినిమాతో శోభిత తెలుగు తెరకు పరిచయమైంది. అందులో హీరోగా శేషు అడవి నటించాడు. ఆ సినిమా ప్రచార కార్యక్రమాల్లోనూ శోభిత గురించి ఇలా ఎంతో ఎగ్జైట్ మెంట్ తో స్పందించాడు. నిన్నటి సన్నివేశం నాటి సన్నివేశాన్ని గుర్తి చేసిందంటూ ఫిలిం సర్కిల్స్ లో చర్చకొచ్చింది. కొత్త హీరోయిన్లను ఇలా ప్రోత్సహించడం మంచిదే. వాళ్లకీ ఒణుకు..బెణుకు ఉంటే తొలగిపోతుంది. ఫ్రీగా మూవ్ అవ్వగలరు. అసలే రాష్టం కాని రాష్టం..భాష రాని భాషతో నెట్టుకురావాలంటే ఈ మాత్రం సహకారం తప్పనిసరే. అలాగే మీనాక్షికి తెలుగు కొత్తేం కాదు అన్నది గ్రహించాలి సుమీ. 'ఇచట వాహనములు నిలుపురాదు' సినిమా చేసింది. అటుపై మాస్ రాజా రవితేజతో కలిసి 'ఖిలాడీ'లోనూ నటించింది.

# చిరు- కమల్ లానే పవన్ బ్యాలెన్స్ చేయాలి


చిరు కమల్ లానే పవన్ బ్యాలెన్స్ చేయాలి

సినిమా తారలు రాజకీయాల్లోకి రావడం సహజం. కానీ రాజకీయాల్లో నెగ్గడం అంత సులువైన విషయం కాదు. అలాంటి అనుభవాలు మెగాస్టార్ చిరంజీవి.. పవర్ స్టార్ పవన్ కల్యాణ్... విశ్వనటుడు కమల్ హాసన్.. విజయ్ కాంత్ లాంటి ఎందరో స్టార్లు చవి చూశారు. సూపర్ స్టార్ రజనీకాంత్ రాజకీయ ఆరంగేట్రం గురించి ఆలోచించి బ్యాక్ స్టెప్ తీసుకోవడం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. అయితే చిరంజీవి తిరిగి 'ఖైదీ నంబర్ 150'తో టాలీవుడ్ లో కంబ్యాక్ అయిన తీరు సంచలనమైంది. ప్రజారాజ్యం పార్టీని స్థాపించిన చిరు ఆ తర్వాత పార్టీని రూపు మాపి.. కాంగ్రెస్ లో చేరారు. తర్వాత కాలక్రమంలో ఇక రాజకీయాలతో సంబంధం లేకుండా ఇప్పుడు పూర్తిగా సినిమాలకే అంకితమయ్యారు. వరుసగా సినిమాల్లో నటిస్తూ బ్లాక్ బస్టర్లతో అభిమానులను అలరిస్తున్నారు. రాజకీయాల నుంచి సినిమాల్లోకి ఇది గ్రేట్ కంబ్యాక్ అని చెప్పాలి. ఇక విశ్వనటుడు కమల్ హాసన్ సైతం రాజకీయాల్లోకి వెళ్లి వెనక్కి వచ్చారు. ఆయన 'మక్కల్ నీది మయ్యమ్' అనే రాజకీయ పార్టీని స్థాపించినా తమిళనాడు ఎన్నికల్లో ఆశించిన విజయాన్ని దక్కించుకోలేదు. ప్రస్తుతం అతడు పూర్తిగా సినిమాలపైనే దృష్టి సారిస్తున్నారు. మరోవైపు బిగ్ బాస్ రియాలిటీ షో హోస్ట్ గాను బుల్లితెర అభిమానులను అలరిస్తున్నారు. ఇక కొన్ని వరుస డిజాస్టర్ల తర్వాత 'విక్రమ్' సినిమాతో సంచలన విజయం అందుకుని అతడు కంబ్యాక్ అయిన తీరు ఆసక్తిని కలిగించింది. కమల్ ఇక సినిమాలు చేస్తారా లేదా? అని బెంగ పట్టుకున్న వేళ అభిమానులకు విక్రమ్ రూపంలో గొప్ప ఊరట లభించింది. కమల్ తనదైన విలక్షణమైన ఆహార్యంతో మరోసారి దుమ్ము దులిపాడు.

## అమృత్ తెలంగాణ సినిమా వార్తలు

# ఇలా కూడా మెంటల్ ఎక్కించేస్తున్న బ్యూటీ..!



ఆల్రెడీ కోలీవుడ్ లో సినిమాలతో పాటుగా వివాదాల్లో కూడా నిలిచిన అందాల భామ నివేదా పేతురాజ్ తెలుగులో వివేక్ ఆత్రేయ డైరెక్ట్ చ్జేసిన మెంటల్ మదిలో సినిమాతో ఎంట్రీ ఇచ్చింది. ఆ సినిమా హిట్ అవడం వల్ల ఆ డైరక్టర్ తీసిన బ్రోచేవారెవరురా సినిమాలో కూడా ఆమెని రిపీట్ చేశాడు. ఇక అప్పటినుంచి తెలుగులో వరుస సినిమాలు చేస్తూ వస్తుంది నివేదా పేతురాజ్. తెలుగుతో పాటుగా తమిళ సినిమాల్లో కూడా దూసుకెళ్తున్న నివేదా పేతురాజ్ కేవలం సినిమాలే కాదు సోషల్ మీడియా ఫోటోస్ తో కూడా తన ఫాలోవర్స్ ని అలరిస్తుంది.అంతేకాదు అమ్మడికి రేసింగ్ అంటే చాలా ఇష్టం. అందులో కూడా ఆమె నైపుణ్యత సాధించాలని చూస్తుంది. అప్పుడప్పుడు రేస్ క్లబ్ లో కార్ రేస్ చేస్తున్న వీడియోలని షేర్ చేస్తుంది నివేదా పేతురాజ్. అయితే రేసర్ గా ఉండాలంటే ఫిట్ నెస్ కంపల్సరీ అందుకే అమ్మడు సినిమాలు లేని టైం లో ఎక్కువ శాతం జిమ్ లోనే గడిపేస్తుంది. లేటెస్ట్ గా జిమ్ చేస్తున్న వీడియోని షేర్ చేసింది నివేదా పేతురాజ్. పర్ఫెక్ట్ బాడీ షేప్ కోసం నివేదా పేతురాజ్ బాగానే కష్టపడుతుందని చెప్పొచ్చు. నివేదా చేస్తున్న ఈ జిమ్ వర్క్ అవుట్స్ వీడియో తన సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com